01ATP17F_01ATP17F.qxd 17-04-2026 PM 11:20 Page 1

ఎంపిలతో కలసి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాతో భేటి అయిన మహిళా ప్రజా ప్రతినిధులు

- 2వ రోజు ఢిల్లీలో పలువురు ఎంపీల ఇళ్లకు వెళ్లిన మహిళా ప్రజా ప్రతినిధులు
- ఆత్మీయ పలకరింపులు.. మహిళా బిల్లుపై చర్చలతో సాగిన భేటిలు..

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాతో రాష్ట్ర మహిళా ప్రజాప్రతినిధులు

రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పార్లమెంట్‌లో భారత ఉప రాష్ట్రపతి సీ.పీ.రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాను రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటి అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ నివాసానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా ఆమె భేటి అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ లో లోకసభ స్పీకర్ ఓం.బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతినిధుల బృందం కలిశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ మోహన్‌నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితర ఎంపీలతో స్పీకర్‌తో భేటి అయ్యారు. మహిళా బిల్లుతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతో కలిసి ఈ భేటి సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే.. దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని, ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు : 04

రాజకీయ నిరుద్యోగులకు నిరుత్సాహం

- నియోజకవర్గాల విభజనకు బ్రేక్ - లోక్ సభలో విగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- మహిళా రిజర్వేషన్లు, డీ లిమిటేషన్ బిల్లును వెనక్కి తీసుకున్న కేంద్రం

అనంతపురం, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త బ్యూరో)

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు శుక్రవారం వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ నిలిచిపోయినట్లుంది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రస్తుతం ఉన్న 14 శాసనసభ స్థానాలు 20 శాసనసభ స్థానాలుగా, రెండు లోక్‌సభ స్థానాలు మూడు స్థానాలుగా పెరుగుతాయని రాజకీయ నిరుద్యోగులు ఆశించారు. పార్లమెంట్‌లో శుక్రవారం జరిగిన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, అడ్డదిడ్డంగా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే ఊరుకునేది లేదని ప్రతిపక్షాలు ముందస్తుగా హెచ్చరించిన విధంగానే ఇండియా ప్రభుత్వానికి గట్టి దెబ్బ కొట్టాయి.రాజ్యాంగ సవరణ బిల్లుకు మొత్తం పోలైన ఓట్లు 489. అనుకూలంగా 278 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు వచ్చాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ పార్లమెంట్ సభ్యుల ఆమోదం తెల్పకపోవడంతో దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడినట్లు అయింది. ఈ బిల్లు విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీ లు టిడిపి, వైసిపి, జనసేన లు ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీ ఎంపీలు మద్దతు పలకడంతో పాటు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా కొన్ని ప్రతిపాదనలు ఎన్డీఏ ప్రభుత్వానికి సూచిస్తూనే మద్దతు పలికిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఓకే అయితే సంబరాలు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చెందిన మహిళా ప్రజాప్రతులు ఢిల్లీ కి కూడా వెళ్లి ముఖ్య నేతలు కలిశారు.. జిల్లాల్లో కూడా రాజకీయాలు కచ్చితంగా మహిళా నాయకురాలు సంబరాలు చేసుకోవాలని ఆశించారు. అదే సమయంలో నియోజకవర్గాల పునరు విభజన చట్టం బిల్లు ఓకే అయితే రాబోయే ఎన్నికల్లో లోక్ సభ, శాసనసభ స్థానాలకు మనం కూడా పోటీ చేయవచ్చని, మనం కూడా గట్టి ప్రయత్నం చేయవచ్చు అని టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, వామపక్ష పార్టీల్లో ఎందరో రాజకీయ నిరుద్యోగులు ఆశించారు. అయితే ఢిల్లీలో శుక్రవారం జరిగిన పక్రియతో రాజకీయ నిరుద్యోగుల ఆశలు నిరాశలు అయ్యాయి..

ఎన్ఆర్ఈజీఎస్‌తో ఉపాధి, అభివృద్ధి రెండింటికీ ఊతం

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పెంచాలి : మంత్రి సవిత

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత , సమావేశంలో పాల్గొన్న ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సిబ్బంది.

పెనుకొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎన్ఆర్ఈజీఎస్‌తో ఉపాధి, అభివృద్ధి రెండింటికీ ఊతం కలుగుతోందని మంత్రి సవిత తెలిపారు. నియోజకవర్గంలో గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. శుక్రవారం పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గం లో ఇప్పటికే 61 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 73 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 220 గోకులం షెడ్లు, 139 నీటి తొట్టీలు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి ,అభివృద్ధి కల్పించడం జరుగుతోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతోందన్నారు. నియోజకవర్గంలో పనుల అమలులో పారదర్శకత, నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లేబర్ శాతం పెంచేందుకు అధికారులతో సమన్వయం చేసుకుని మరిన్ని పనులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు చెరువుల పునరుద్ధరణ, పంట కాలువల శుభ్రత, భూసారాన్ని పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నీటి సంరక్షణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు.గత ప్రభుత్వంపై , అప్పట్లో రాష్ట్రం , నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రస్తుత పనుల పురోగతిని మంత్రి సమక్షంలో వివరించారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ పిడి విజయేంద్రప్రసాద్, ఎంపీడీవోలు ,ఏపీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేము.. మాజీ ఎంపీ జయప్రద

- ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ లో కలసిన సినీనటి, మాజీ ఎంపీ జయప్రద, ఎమ్మెల్యే పరిటాల సునీత - ఎమ్మెల్యే సునీతను అప్యాయంగా పలుకరించిన జయప్రద - ఎంపీగా ఉన్నప్పుడు మా ప్రాంతానికి నిధులు ఇచ్చారన్న సునీత - మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా ఆహ్వానిస్తే వస్తానన్న జయప్రద

జయప్రదతో పరిటాల సునీత

రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేమని సినీనటి, మాజీ ఎంపీ జయప్రద అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్ట్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీత, జయప్రద కలిశారు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పలు అంశాల గురించి ముచ్చటించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పరిటాల రవీంద్ర మీ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తిరుమల దేవర దేవస్థానం నిర్మాణానికి నిధులు ఇచ్చానన్నారు. ఆ ప్రాంత అభివృద్ధి గురించి రవి ఎంతో తపించేవారని ఈ సందర్భంగా జయప్రద అన్నారు. అంతే కాకుండా ఆయన మహిళలంటే అమితంగా గౌరవించేవారన్నారు. ఆ రోజుల్ని తాను ఎప్పటికీ మరువలేమన్నారు. రాజకీయాల్లో ఒక ధైర్యవంతునిగా, ముక్కుసూటిగా ఉండే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో రవి కూడా ఒకరని అన్నారు. మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా.. తనను ఆహ్వానిస్తే కచ్చితంగా వస్తానన్నారు. పరిటాల కుటుంబంతో తనకున్న అనుబంధం చాలా ప్రత్యేకమని అన్నారు.

ఎస్సీ హాస్టల్స్‌లో తగ్గిన ఉత్తీర్ణత

- ఎస్టీ హాస్టల్స్‌లో కూడా ఇదే పరిస్థితి - బీసీ హాస్టల్స్ లో స్వల్పంగా పెరిగిన ఉత్తీర్ణత
- ఎస్సీ వెల్ఫేర్ కు రెగ్యులర్ డీడీ లేకపోవడమే ప్రధాన కారణం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయి. గత ఏడాది ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది ఫలితాల్లో ఎస్సీ, ఎస్టీ కాలేజ్ హాస్టల్స్ లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. బీసీ హాస్టల్స్ లో స్వల్పంగా ఉత్తీర్ణత పెరిగింది. అందులో సాంఘిక సంక్షేమ శాఖలోని ఎస్సీ హాస్టల్స్ లోని మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలు లో అనంతపురం ఎస్సీ కాలేజ్ బాయ్స్ నెంబర్ 2 హాస్టల్లో 60 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 1 హాస్టల్ లో 92 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 2 హాస్టల్ లో 90.90 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 4 హాస్టల్ లో 61 శాతం, తాడిపత్రి ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో 45.83 శాతం, తాడపత్రి ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో నలుగురు విద్యార్థులలో ఒక్కరు కూడా పాస్ కాలేదు. ఉరవకొండ ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో 71.87 శాతం, కళ్యాణదుర్గం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో 50.98 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 3 హాస్టల్లో 64 శాతం, కళ్యాణదుర్గం ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో 43.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 337 మంది కేవలం 238 మంది విద్యార్థుల పాస్ కావడంతో 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే ఒక్క శాతం కూడా ఉత్తీర్ణత పెరగలేదు.

రెండవ సంవత్సరం ఫలితాలు : అనంతపురం ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో 23 మందికి గాను 13 మంది పాస్ కావడంతో 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. అనంతపురం ఎస్సీ కాలేజీ గర్ల్స్ నెంబర్ 1 హాస్టల్ లో 93 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 2 హాస్టల్ లో 94 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 4 హాస్టల్ లో 81.08 శాతం, తాడిపత్రి ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 1 హాస్టల్ లో 63.63 శాతం, తాడపత్రి ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో 33 శాతం, ఉరవకొండ ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో 61.11 శాతం, కళ్యాణదుర్గం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ లో 60 37 శాతం, అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ నెంబర్ 3 హాస్టల్ లో 80 శాతం, కళ్యాణదుర్గం ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో 70.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 336 మంది విద్యార్థులకు గారు 251 మంది మాత్రమే పాస్ కావడంతో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 92.26 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గత ఏడాదికి ఈ ఏడాదికి 17.26 శాతము ఉత్తీర్ణత తగ్గింది. ఈ విద్యా సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎస్సీ వెల్ఫేర్ కు రెగ్యులర్ డిడి లేకపోవడం, అనంతపురం, గుత్తి డివిజన్లకు రెగ్యులర్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు లేకపోవడం తో హాస్టల్స్ పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతోనే ఇంటర్ లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని జిల్లాలో చర్చ జరుగుతుంది.

ఎస్టీ హాస్టల్ లో తగ్గిన ఉత్తీర్ణత: జిల్లాలో మూడు గిరిజన బాలికల కళాశాలల హాస్టల్స్ ఉన్నాయి. అందులో మొదటి సంవత్సరం ఫలితాల్లో 61 మంది విద్యార్థులకు 21 మంది విద్యార్థులు పాస్ కావడంతో 34.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే 10.43 శాతం ఉత్తీర్ణత పెరిగింది. రెండవ సంవత్సరంలో 52 మంది విద్యార్థులకు 25 ఐదు మంది విద్యార్థులు పాస్ కావడంతో 40.08 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే 8.92 శాతం ఉత్తీర్ణత తగ్గింది.

బీసీ హాస్టల్స్ లో స్వల్పంగా పెరిగిన ఉత్తీర్ణత : బీసీ హాస్టల్స్ విద్యార్థుల మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉరవకొండ బీసీ గర్ల్స్ హాస్టల్లో ముగ్గురు విద్యార్థులకు గాను ముగ్గురు పాస్ కావడంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. తాడిపత్రి బిసి గర్ల్స్ హాస్టల్లో 85.71 శాతం, అనంతపురం అర్బన్ బిసి బాలికల కళాశాల హాస్టల్ లో 95 మంది విద్యార్థులకు గాను 72 మంది పాస్ కావడంతో 75.79 శాతం ఉత్తీర్ణత సాధించారు. అనంతపురం రూరల్ హాస్టల్లో 51.35శాతం, అనంతపురం బాయ్స్ కాలేజ్ హాస్టల్‌లో 50శాతం, సింగనమల బాలికల కాలేజ్ హాస్టల్లో 63.10శాతం, నార్పల బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్‌లో 40.83శాతం, సింగనమల బీసీబాయ్స్‌కాలేజ్ హాస్టల్ లో 31.71 శాతం, తాడిపత్రి బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో 23.08 శాతం, గుత్తి బీసీ కాలేజీ గర్ల్స్ హాస్టల్లో 66.18 శాతం, ఉరవకొండ బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో 50 శాతం, గుంతకల్లు బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో 31.82 శాతం, కళ్యాణదుర్గం బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో 46.81 శాతం, కళ్యాణదుర్గం బీసీ గర్ల్స్ హాస్టల్లో 40.48 శాతం, రాయదుర్గం బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో 46.15 శాతం, రాయదుర్గం బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. 828 మందికిగాను కేవలం 436 మంది మాత్రమే పాస్ కావడంతో 52. 66 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే దాదాపు 6 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

రెండవ సంవత్సరం ఫలితాలు : అనంతపురం అర్బన్ బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ లో 68.48 శాతం, రూరల్ లో 80.88 శాతం, అనంతపురం బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్‌లో 61.11శాతం, సింగనమల హాస్టల్‌లో 75 శాతం, నార్పల హాస్టల్ లో 57.41 శాతం, సింగనమల హాస్టల్ లో 42.56 శాతం, తాడిపత్రి బాయ్స్ హాస్టల్‌లో 28.57శాతం, తాడిపత్రి గర్ల్స్ హాస్టల్ లో 80 శాతం, గుత్తి హాస్టల్ లో 75.95 శాతం, ఉరవకొండ బీసీ గర్ల్స్‌హాస్టల్లో 50 శాతం, ఉరవకొండ బీసీ బాయ్స్ హాస్టల్లో 47.06 శాతం, గుంతకల్లు బీసీ హాస్టల్‌లో 76.47 శాతం, కళ్యాణదుర్గం బీసీ బాయ్స్ హాస్టల్ లో 58.14 శాతం, కళ్యాణదుర్గం బీసీ గర్ల్స్ హాస్టల్ లో 64 52 శాతం, రాయదుర్గం బీసీ బాయ్స్ హాస్టల్ లో 23.53 శాతం, రాయదుర్గం బీసీ గర్ల్స్ హాస్టల్ లో 83.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 639 మందికి గాను కేవలం 423 మంది మాత్రమే పాస్ కావడంతో 66.20 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే 1.90 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

జిల్లాలో ఎక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన హాస్టల్

రాయదుర్గంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన

- ఎమ్మెల్యే కాలవతో కలిసి పలు పథకాల ప్రారంభం

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

రాయదుర్గంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదలైన రూ.30 కోట్లు విలువ చేసే పనులు ప్రారంభించారు. అదే విధంగా మంత్రితో కలిసి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాస్ నేమకల్లులో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాయదుర్గంలో తొలి విడతలో 2400 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సూర్యఘర్ అమలు రాష్ట్రం వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ వేసవి నాటికి 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేసే లక్ష్యంగా పని చేస్తామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా రాయదుర్గంలో 3 సబ్ స్టేషన్లు సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యుత్ రంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్డీవోస్ పథకంలో భాగంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల మార్పిడి వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

జడ్పీ సిఇఓగా విజయలక్ష్మి నియామకం

- డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య బదిలీ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

జడ్పీ సిఇఓ విజయలక్ష్మి

జిల్లా పరిషత్ సిఇఓగా విజయలక్ష్మిని నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్ డిడిఓగా కొనసాగుతున్న విజయలక్ష్మి ఇటీవల పదోన్నతి పొందడంతో అనంతపురం జడ్పీ సిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా డిప్యూటీ సీఈఓగా కొనసాగుతున్న వెంకటసుబ్బయ్యను పులివెందుల డిడిఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పీ సిఇఓగా డిపిఓ నాగరాజు కొనసాగుతుండగా రెగ్యులర్ సిఇఓగా విజయలోఖ్మిని నియమించారు. అయితే డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యను బదిలీ చేయగా ఆ స్థానంలో ఇంకా ఎవరికి అవకాశం కల్పించలేదు.

మహిళా భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

రాయదుర్గం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతపై చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళలు, బాలికల భద్రత పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు, భద్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. వారిపై ఎలాంటి ఆఘాయిత్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసిందన్నారు. తమ వద్ద ఉన్న ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఏ సమయంలోనైనా పోలీసులను సంప్రదించవచ్చున్నారు. ఆకతాయిల బెదిరింపులు, దౌర్జన్యాలకు భయపడకుండా ఎలాంటి సమస్య అయినా పోలీసులతో చర్చించవచ్చున్నారు. వారిని జాగృత పరిచేందుకే ప్రభుత్వం అవగాహన కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందన్నారు. అన్యాయాలను, దౌర్జన్యాలను ఎదిరించి గట్టిగా నిలబడి పోరాడే అనితమ్మను హోం శాఖ మంత్రిగా సీఎం. నియమించారన్నారు. ఆమె రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పర్యటిస్తూ మహిళలను బాలికలను చైతన్య పరుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని, ఏదైనా అనుకోని సంఘటన ఎదురైతే ధైర్యంగా పోరాడాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల్లో సామాజిక మార్పు, ఆత్మ విశ్వాసాన్ని తప్పక పెంచుతాయన్నారు. మహిళల రక్షణకు తీసుకునే చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా తోడ్పాటు అందించాలనీ కోరారు. సమాజం మొత్తం కలిసి పనిచేసినప్పుడే పూర్తి స్థాయి భద్రత సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మహిళలు, బాలికల సంక్షేమానికి మరింత దోహదపడతాయని ఎమ్మెల్యే కాలవ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి భారతి,కురుబ ప్రశాంతి, సంపత్ కుమారి, బీజేపీ నాయకురాలు వసుంధర దేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కనీసం 20 మంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

: ప్రత్యేక అధికారి శ్రీనివాసులు

కనేకల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శ్రీనివాసులు

మహిళలు కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ మరియు శ్రీనిధి కింద రుణాలు పొంది వ్యాపారంలో ముందుకు సాగి పారిశ్రామికవేత్తగా ఎదగాలని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అధికారులకు సూచించారు. కనేకల్ మండలంలోని వెలుగు కార్యాలయంలో వివోఏలు మరియు గ్రామ సంఘం అధ్యక్షులకు వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక అంశంపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోయే సంవత్సరానికి మహిళా సంఘాలకు సంబంధించిన సభ్యులకు అవసరమైన రుణాలను కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ఉన్నతి స్త్రీనిధి మరియు బ్యాంకుల ద్వారా రుణాలను పొంది సభ్యులు జీవనోపాదులు పెంచుకోవాలని ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలని గ్రామంలో ఉన్న జీవనోపాదుల కార్యక్రమాలను విస్తృతపరిచి ప్రతి గ్రామం నుండి 20 మందిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమం నకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా డిఆర్డిఏ సెర్ప్ స్పెషల్ఆఫీసర్ బశినేనిశ్రీనివాసులు ఏపీఎం తెలియజేశారు. మండల మునకు ఇచ్చిన టార్గెట్ను అతి త్వరలో సాధించాలని ఎక్కువ ఆలస్యం చేయకుండా ప్రతిసభ్యురాలికి లోన్సౌకర్యం సమయానికి అందేలా చూడాలని హాజరైన సభ్యులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల టార్గెట్ ను నిర్దేశించడం జరిగింది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రతి సిసి ప్రతి గ్రామానికి అనుకున్న లక్ష్యం నెరవేరే దాకా పూర్తిస్థాయిలో పనిచేసే లక్ష్యం ఉండాలని చెప్పారు అంతేకాకుండా ప్రతి సంఘం కూడా లోన్ అవసరమైన నెలకు మాత్రమే ప్రణాళికను సిద్ధం చేసుకుని సభ్యులను ఒప్పించి ఎంసీపీ తయారు చేసుకోవాలని చెప్పారు,నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయడానికి చక్కటి ప్రణాళికను రూపొందించాలని చెప్పారు.మండల సమాఖ్య ఏపిఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 30 తేదీ లోపు సంఘ సభ్యులందరికీ వార్షిక రుణ మరియు జీవనోపాదన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు వివోఏలు వివో ఏలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకల్ని విజయవంతం చేయండి ధర్మతేజ

మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి

ప్రాణదాతలు కండి రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం

బ్రహ్మసముద్ర ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలకు ఆహ్వానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలంలో దేవినేని ధర్మతేజ మండల వ్యాప్తం గా ప్రతి గ్రామం లో సుడిగాలి పర్యటన శుక్ర వారం నిర్వహిం చారు ఇందులో భాగంగా బ్రహ్మ సముద్రం మండ లం సంతే కొండా పురం గ్రామ పంచాయతీలో టిడిపి కార్యకర్తలు, నాయకులతో కలిసినటీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ అమరా రామ్మోహన్ చౌదరి చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరుస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మఠం తో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76వ పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3లక్షలరూపాయలు ప్రమాద భీమసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కావున టిడిపి నేతలు విరివిగా పాల్గొని రక్తదానం చేయాలని తెలియ చేసాడు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేష్, మాజీ సర్పంచ్ మల్లికార్జున డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విధి మధ్యలోనే ఆగిపోయిన జీవితం..

కుటుంబాన్ని అనాథలుగా విడిచిన అటెండర్ మరణం

కళ్యాణదుర్గం తహసిల్దార్ కార్యాలయంలో విషాదం

అనంతపురం నుంచి వచ్చి సేవలందించిన లక్ష్మీనరసమ్మకు కన్నీటి వీడ్కోలు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

గుండెపోటుతో మరణించిన అటెండర్ లక్ష్మీనరసమ్మ భౌతిక కాయాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్



లక్ష్మీనరసమ్మ (ఫైల్ ఫోటో)

రోజూ విధి పట్ల నిబద్ధతతో పనిచేసే ఒక సాధారణ ఉద్యోగిని జీవితం ఒక్కసారిగా ఆగిపోవడం హృదయ విదారకంగా మారింది. కళ్యాణదుర్గం తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్గా పనిచేస్తున్న లక్ష్మీనరసమ్మ (47) శుక్రవారం విధి నిర్వహణలోనే గుండెపోటుకు గురై మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రతిరోజూ అనంతపురం నుంచి ప్రయాణం చేసి, సమయానికి కార్యాలయానికి చేరుకుని తన పనులను ఎంతో శ్రద్ధగా నిర్వర్తించే లక్ష్మీనరసమ్మ, సహోద్యోగులందరికీ ఆప్యాయతతో మెలిగే వ్యక్తిగా పేరొందింది. శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడంతో, ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కార్యాలయ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. తహసిల్దార్ భాస్కర్ ఆసుపత్రికి చేరుకుని భౌతిక కాయాన్ని పరిశీలించి, వైద్యులను సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు. సహోద్యోగులు కన్నీటి కళ్లతో ఆమెకు నివాళులు అర్పించారు. లక్ష్మీనరసమ్మ జీవిత కథ మరింత మనసును కదిలించేలా ఉంది. ఇప్పటికే భర్తను కోల్పోయిన ఆమె, ఒక కొడుకు, ఒక కూతురిని ఎంతో కష్టపడి పోషిస్తూ కుటుంబానికి అండగా నిలిచింది. ఇప్పుడు తల్లి కూడా దూరమవడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాథలుగా మారడం స్థానికులను కలచివేసింది. ఇంకా 15 సంవత్సరాల సేవ మిగిలి ఉండగానే ఆమె జీవితం ముగియడం అందరినీ మౌనంలోకి నెట్టింది. ఎప్పుడూ చిరునవ్వుతో పనులు చేసేది.. ఎవరికైనా సహాయం చేయడానికి ముందుండేది..” అంటూ సహోద్యోగులు ఆమెను స్మరించుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఈ ఘటన కార్యాలయంలోనే కాదు, స్థానికంగా కూడా తీవ్ర విషాదాన్ని నింపింది. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది లక్ష్మీనరసమ్మ మరణంపై గాఢ సంతాపం ప్రకటించారు.

మహదేవప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

బిజెపి నాయకులతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి

బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బళ్ళారి పట్టణ సమీపంలోని అల్లిపుర మహాదేవప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. శుక్రవారం ఆయన డి.హిరెహాళ్, బళ్ళారి పట్టణంకు చెందిన బిజెపి నాయకులతో కలిసి మహాదేవప్పస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా జరిగిన పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగ బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు అక్కడి బిజెపి నాయకుల తరపున ప్రచార నిర్వహణ కార్యక్రమం అనంతరం తిరిగి బళ్లారి చేరుకున్న ఆయన బిజెపి నాయకులతో కలిసి మహాదేవప్ప స్వామి ఆలయంలో పూజలకు హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో సంగనకల్ బసవరాజు, నేపాక్షప్ప, మాజీ ఎంపీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు మాజీ మండల్ కన్వీనర్ వన్నూరు స్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాసింపీర, వెంకటేష్ రెడ్డి, బళ్ళారి కౌన్సిలర్ గురిలింగగౌడ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజేఏసీ చైర్మన్గా విద్యాసాగర్ బాధ్యతలు జిల్లా చైర్మన్గా మాధవ్

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ జెఏసి చైర్మన్ విద్యాసాగర్

ఏపీజేఏసీ రాష్ట్ర చైర్మన్గా విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా చైర్మన్ జె. మాధవ్ తెలిపారు. సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో ఉద్యోగుల జిపిఎఫ్, ఏపీజీఎల్ఐ, సీపీఎస్ కాంట్రిబ్యూషన్లకు సంబంధించిన సుమారు రూ.33 వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండగా, ఎలాంటి ఆందోళనలకు పిలుపునివ్వకుండానే వాటిలో దాదాపు రూ.20 వేల కోట్లు విడతల వారీగా సాధించిన ఘనత ఏపీజేఏసీకే దక్కుతుందని పేర్కొన్నారు.ఇటీవల పెన్షనర్లకు సంబంధించిన గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ ఎన్క్యాష్మెంట్ కింద సుమారు రూ.3 కోట్లు విడుదల చేయించడంలో కూడా జేఏసీ కీలక పాత్ర పోషించిందన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ విషయంలో కూడా మార్పులు తీసుకువచ్చి, గతంలో 18 సంవత్సరాల వరకుమాత్రమేఉన్న ఈసదుపాయాన్ని సేవలో ఉన్నంతకాలంవిని యోగించుకునేలా ప్రభుత్వంద్వారా జీవోతీసుకురావడం జరిగిందని తెలిపారు.ఇంకా పెండింగ్లో ఉన్న 12వ పీఆర్సీ, ఐఆర్ వంటి అంశాల సాధనకు ఏపీజేఏసీ కృషి కొనసాగిస్తుందని మాధవ్ స్పష్టం చేశారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకు ఏపీజేఏసీ ఒకవేదికగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాచైర్మన్ మాధవ్ ఆధ్వర్యంలో మూడు తాలూకాల ఏపీజేఏసీ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కళ్యాణదుర్గం తాలూకా చైర్మన్గా తిరుపాలయ్య, కార్యదర్శిగా ఎం. గణేష్ (ఏపిటీఎఫ్ 257)తో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.కంబదూరు తాలూకా చైర్మన్గా వీజీ ఉమా మహేష్, కార్యదర్శిగా టి. రియాజ్ మహమ్మద్ ఏపిటీఎఫ్ 257, ట్రెజరీ ఉద్యోగుల సంఘం నాయకుడు కిషోర్ కుమార్, టి. మధుబాబుతో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.కనేకల్ తాలూకా చైర్మన్గా సోమశేఖర్, కార్యదర్శిగా బి. నాగరాజు (ఏపిటీఎఫ్ 1938)తో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవికుమార్, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, నాయకులు వెంకటరమణ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

90 శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ పంపిణీ చేయాలి

జిల్లా అధ్యక్షులు ఏపి రైతు సంఘం బిహెచ్ రాయుడు

బెళుగుప్ప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

బిహెచ్ రాయుడు

కరువు జిల్లా రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ పంపిణీ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్.రాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం బెళుగుప్ప మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల తో అయన మాట్లాడుతూ 90శాతం సబ్సిడీతో వేరుశనగ పంపిణీ చేయాలని, విత్తన కేటాయింపులు పెంచాలని, గత ఖరీఫ్, రబీలో విత్తన ఏజెన్సీలకు బకాయి ఉన్న సబ్సిడీ డబ్బులు చెల్లించాలని, పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర విత్తనాలు, ఎరువులు పురుగు మందులు రైతు సేవ కేంద్రాల ద్వారా సబ్సిడీతో ఇవ్వాలని అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు ఒకేసారి రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ఖరీఫ్ సీజన్కు ముందే సమగ్ర ఉచిత పంటల బీమాప్రకటించి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న పంట నష్టపరిహారం, బీమా సొమ్మును రైతుల ఖాతాల్లో జమచేయాలని, నాసిరకం, కల్తీ విత్తనాలు ఆరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి డోణేకల్లు వరభోగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

-వేద పండితులు బెల్డోణ గుండూ రామనాథశాస్త్రి ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమాలు

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం డోణేకల్లు గ్రామంలోగల వరభోగేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ పాడ్యమి ఈనెల 18వ తేదీ శనివారం నుండి తదియ 20వ తేదీ సోమవారం వరకు సుబ్రమణ్యాస్వామి, పార్వతిదేవి, ధ్వజ సహిత నూతన గోపుర శిఖర కలశ ప్రతిష్ట, దేవాలయ సం ప్రోక్షణ కార్యక్రమాలు జరుగుతాయని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రతిష్టాపన, సంప్రోక్షణ కార్యక్రమాలు వేదపండితులు బెల్డోణ గుండూ రామనాథశాస్త్రి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. 18న శనివారం గంగపూజ, ఏకాదశ రుద్ర కలశ స్థాపన, రుద్రాభిషేకాలు, దీక్ష, గణపతి హోమాలు జరుగనున్నాయి. 19న ఆదివారం మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, దీక్ష, రుద్రస్వాహాకార, ఆధివాసహోమాలు, నూతన విగ్రహాల మహన్నపనం తదితరపూజలు జరుగనున్నాయి. 20న సోమవారం ప్రాతఃకాల పూజ, లఘున్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకం, 7.16 గంటల నుండి యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమాలు జరుగనున్నాయి. అనంతరం నూతన విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి మహ మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్టాపన జరిగే 3 రోజులపాటు మధ్యాన్నం 1 గంటకు భక్తులకు అన్నప్రసాద విరతణ జరుగుతుందని గ్రామ ప్రజలు వివరించారు.

లేపాక్షి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ

- రీసర్వే పనులపై కీలక ఆదేశాలు

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ

లేపాక్షి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

లేపాక్షి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివిధ రెవెన్యూ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఆర్డీఓ రీసర్వే పనుల పురోగతిని పరిశీలించారు. 4వ విడత గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు ఎంతవరకు వచ్చాయో ఆరా తీశారు. మానేపల్లి గ్రామానికి సంబంధించి డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్బుక్ తయారీలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు, వెబ్ ల్యాండ్ పోర్టింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్డీఓ ఆనంద్కుమార్ కార్యాలయంలోని వివిధ రకాల దస్త్రాలను పరిశీలించారు. మ్యుటేషన్, ఎఫ్-లైన్, ఆన్లైన్ సబ్ డివిజన్ ఫైళ్ల ప్రస్తుత స్థితిగతులను తనిఖీ చేశారు. ఐవిఆర్ఎస్ ద్వారా దరఖాస్తుదారుల నుండి నేరుగా ఫీడ్బ్యాక్ తీసుకుని, సేవల నాణ్యతను అంచనా వేశారు. సెక్షన్ 22ఏ సేవలు, రెవెన్యూ వన్ స్కానింగ్, సెన్సస్ మరియు ఎన్నికల పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా గ్రీవెన్స్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరిస్తూ విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు అందరూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి దరఖాస్తుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సమయంలో నోట్ క్యామ్ ఫోటోలు తప్పనిసరిగా జతచేయాలని, నిర్దేశించిన గడువులోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, డిటి కుమారస్వామిరెడ్డి, ఎంఆర్ఐ ప్రమీల, సచివాలయ సర్వేయర్లు, విఆర్ఒలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిల్టర్ బోర్ల వద్ద సైతం ఏంటి ఇసుక రవాణా

-200 మంది రైతుల ఫిల్టర్ బోర్లలో నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి

-ఇసుకాసురులకు అడ్డుకట్ట వేయకపోతే...తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం

-ఇసుక అక్రమ రవాణా ప్రాంతాన్ని పరిశీలించిన...సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య

చిత్రావతిని సందర్శిస్తున్న జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ రామన్నపల్లి గ్రామ సమీపంలోని చిత్రావతినదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చిత్రావతినదిలో అక్రమ ఇసుక రవాణా ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రావతినదికి ఇరువైపులా దాదాపు 200 మంది రైతులు చిన్న చిన్న ఫిల్టర్ బోర్లు 20 అడుగులు లోతులో బోర్లు బిగించుకొని పంటలు పెట్టుకొని జీవనాధారంగా బతుకుతున్నారన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తుండడం వల్ల భూగర్భజలాలు ఎండిపోయి నీళ్లు రాకుండా పంటలు ఎండిపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ అక్రమ ఇసుకాసురులపై అధికారులు చర్యలు తీసుకోకపోతే రైతులందరిని కలుపుకొని తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామన్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి, సోమందేపల్లి మండల కార్యదర్శి రాజగోపాల్, గోరంట్ల మండల కార్యదర్శి నార్సింపల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి నార్సింపల్లి కిష్టప్ప, గోరంట్ల మనోహర, రైతులు జి.మల్లికార్జున, డి.రామాంజనేయులు, బి.శ్రీరాములు, రామాంజనేయులు, హరినాథ్, జి.శ్రీనివాసులు, జి.ఆదినారాయణ, జి.నాగరాజులు, జి.శేఖర్, జి. మూర్తి, శివప్ప, కే.బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంక్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

గుంతకల్లు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ట్యాంకు పరిసర ప్రాంతాలను శుక్రవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవిలు సిబ్బందితో కలిసి పరిశీలించారు. చిన్న పిల్లలు రిజర్వాయర్ పరిసర ప్రాంతాల వద్దకు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. రెండు చెరువు కట్టలను పరిశీలించి ఇతరులు ప్రవేశించకుండా హెచ్చరిక (నిషేధిత) బోర్డులను ఏర్పాటు చేయించారు. అనంతరం ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, పంపింగ్ మోటర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఇంతియాజ్అలీ, ఏఈ హరికృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కేజీబీవీ ఉపాధ్యాయురాలు మృతి

లేపాక్షి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయురాలు పి.సుభాన్బీ (ఫైల్ఫోటో)

విధి నిర్వహణకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో లేపాక్షి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి.సుభాన్బీ (సిఆర్టి) మృతి చెందారు. శుక్రవారం ఉదయం ఆమె భర్త ముస్తఫాతో కలసి లేపాక్షికి వస్తుండగా చోళసముద్రం టోల్గేట్ సమీపంలో స్పీడ్ బ్రేకర్ దాటుతుండగా అదుపుతప్పి ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచారు. ఆమె మృతి పట్ల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

నీటి సరఫరాలో చిన్నపాటి అంతరాయానికి రాద్ధాంతం తగదు

-మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో గాడిలోపడ్డ నీటి సరఫరా

-విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అక్కడక్కడ ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా నీటి సరఫరాలో చిన్నపాటి అంతరాయం ఏర్పడితే దాన్ని రాద్ధాంతం చేయడం ఇప్పటికైనా మానుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశెటి విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు వాపోయారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిన్నపాటి సమస్యలపై మంత్రి ప్రతిష్టను దెబ్బతీయాలన్న దురుద్దేశంతో బూతద్దంలో చూపాలనుకోవడం సరైంది కాదన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు నెల, రెండు నెలలకు ఒకసారి నీటి సరఫరా జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థిక మంత్రి తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఉదిరిపికొండ-ఉరవకొండ ప్రత్యేక పైప్లైన్ పనులను కేవలం 6 నెలల వ్యవధిలోనే రికార్డు సమయంలో పూర్తి చేయించి సీపీడబ్ల్యూ స్కీమ్లో నూతన ఫిల్టర్లు ఏర్పాటు చేయించి స్కీమ్ను గాడిలో పెట్టగా నేడు పట్టణంతోపాటు స్కీమ్ పరిధిలోని గ్రామాల్లో రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా నీటి సరఫరా జరుగుతోందన్నారు. ఎక్కడో పైప్లైన్ లీకేజీలు, ఇతరత్రా స ంకేతిక సమస్యలు ఏర్పడగా వాటి మరమ్మతులు కూడా పూర్తికాగా నీటి సరఫరా సైతం పునరుద్ధరించబడిందన్నారు. అయితే కొందరు అనవసరంగా గోరంత సమస్యను కొండతగా చూపే ప్రయత్నం చేస్తున్నారని ఎవరు అభివృద్ధి చేస్తారో, ఎవరు విధ్వంసం చేస్తారో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు యేళ్ల తిమ్మప్ప, పి.రాజేష్, బోయ సుంకన్న, ఎం.వరప్రసాద్, శంకర సుదర్శన్, పెద్దముష్టూరు రామకృష్ణ, ఎం.పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు “హ్యుందాయ్” భారీ వితరణ

- రూ.41.15 లక్షల విలువైన వస్తువులు అందజేత

లేపాక్షి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అందచేసిన వస్తువుల వివరాలు చూపుతున్న దృశ్యం

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిలయమైన లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయానికి హ్యుందాయ్ మోబిస్ కంపెనీ భారీ ఎత్తున సామాగ్రి వితరణ చేసింది. దాదాపు 41.15 లక్షల బడ్జెట్తో విద్యార్థుల కోసం పలు సౌకర్యాలను కల్పించింది. ఇందులో భాగంగా 20 కంప్యూటర్లు, 3 ప్రింటర్లు, 20 సీసీ కెమెరాలు, 5 క్లాస్ రూమ్ ఇంటరాక్టివ్ ప్యానెల్స్ తో పాటు విద్యార్థుల కోసం 506 స్టడీ చైర్లను ఏర్పాటు చేశారు. అలాగే భోజనశాల కోసం చపాతీ మేకింగ్, ఇడ్లీ మేకింగ్ యూనిట్లను అందించారు. ఈ పరికరాలను కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ యోంగ్ డ్యూక్, హెచ్ఆర్జిఏ కోఆర్డినేటర్ మిన్హో, హెచ్ఆర్జిఏ విభాగపు అధిపతి పిఎన్ శ్రీనివాస్, సిఎస్ఆర్ ఇన్చార్జ్ జి.సింధుజల చేతుల మీదుగా ప్రిన్సిపాల్కు అందజేశారు. ఈ భారీ సాయం అందడంలో కీలక కృషి చేసిన ప్రస్తుత జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్కు, మాజీ కలెక్టర్ చేతన్కు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ముందుకొచ్చిన కంపెనీ యాజమాన్యాన్ని పాఠశాల సిబ్బంది అభినందించారు.

వార్షిక రుణాలు జీవనోపాదలపై శిక్షణ

బెలుగుప్ప ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రవితేజ సమైక్య ఆధ్వర్యంలో ఏపీఎం సురేఖ అధ్యక్షతన శుక్రవారం వార్షిక రుణాల జీవనో పాదాలపై మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీఎం సురేఖమాట్లాడుతూ 2026.27 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక వార్షిక రుణాల జీవనోపాధి ప్రణాళికల తయారుపై మండలంలో కు అన్ని గ్రామాల సంఘాలలోని వివోఏలకు ఈనారి సిఆర్పి లకు కార్యక్రమం మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు ఈ సందర్భంగా ఏపీఎం సురేఖ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సభ్యులు అవసరాలకు అనుగుణంగా వారి జీవనోపాధాలకు అవసరమేమో అందుకు కావాల్సిన మొత్తాన్ని వారి సంఘం సమావేశంలో చర్చించి తీర్మానం చేసుకొని ప్లాన్ లో నమోదు చేయించుకోవాలని సభ్యులకు తెలియజేశారు కొన్ని సంవత్సరాలు నుంచి షేర్పు చాలా రకాల అప్పులు సభ్యులకు జీవన స్థితి గతులు లో వారి యొక్క కుటుంబాలలో ఆ శించినంతగా అభివృద్ధికి నోచుకోలేదు కావున ఈ ప్రభుత్వ మహాయంలో సంఘాలకు పెద్ద పీఠం వేస్తూ ప్రతినెల సంఘం సభ్యురాలకు ఆర్థికంగా ఎదగాలని వారి జీనోపాధిని మెరుగుపరుచుకుంటూ పారిశ్రామికవేత్తగా తయారు కావాలని లక్ష్యంతో తయారుచేసి అన్ని రకాల అప్పులను సభ్యులు మహిళా సాధికారతంచాలని లక్ష్యంతో ప్రణాళికలను తయారు చేస్తామని ఏపీఎం సురేఖ తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పృథ్వీరాజ్ యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాదు వెటర్నరీ డాక్టర్ మంజునాథ శ్రీనిధి మేనేజర్ మండల సమైక్య అధ్యక్షులు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు బోయ నర్సింహులుపై ఎలుగుబంటి దాడి

రొద్దం. ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఎలుగుబంటి దాడిలో గాయపడిన బోయ నరసింహులు

పెద్ద కోడి పల్లి గ్రామానికి చెందిన రైతు బోయ నరసింహులు పై ఎలుగుబంటి దాడి చేయడం జరిగింది బాధితుడు తెలిపిన వివరాలకు మేరకు ఉదయం 10 గంటల సమయంలో మొక్కజొన్న చెరువు దగ్గరికి పోవడంతో అప్పటికే పొలంలో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా రైతు బోయ నరసింహులుపై దాడి చేసి గాయపరిచింది రైతు బోయనర్సింహులు చేతిలో కట్టే సాయంతో ఎలుగుబంటి పై తిరగబడగా కుడి చేతి భుజంపై గాయపరిచి వెళ్లిపోయింది రైతు బంధువులకు గ్రామస్తులకు విషయం తెలియజేసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడంతో వైద్యుడు సోమశేఖర్ రెడ్డి అత్యవసర చికిత్స చేసి అనంతరం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది గ్రామస్తులు చుట్టుపక్కల రైతులు అటవీ శాఖ అధికారులకు ఈ విషయాన్ని తెలియపరచడం జరిగింది.

కోత లేకుండనే హార్ట్ వాల్వ్ మార్పిడి
- రాయలసీమలో మొట్ట మొదటిది - ఓపెన్ సర్జరీ లేకుండా చికిత్స - 75 ఏళ్ళ వ్యక్తి ఉపశమనం కలిగించిన కిమ్స్ వైద్యులు

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

ఎటువంటి కోత లేకుండా 75 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా గుండె వాల్వ్ మార్పిడి చేసి నూతన జీవితాన్ని అందించారు. కిమ్స్ సవీర వైద్యులు. ఇందుకు సంబంధించిన వివరాలను సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.మూడే సందీప్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ 75 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన ఆయాసం, గుండెలో నొప్పి వంటి లక్షణాలతో కిమ్స్ సవీర ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ అతన్ని పరీక్షించిన తర్వాత రోగికి హార్ట్‌లో ఉన్న ప్రధాన వాల్వ్ చాలా కఠినంగా (బిగుసుకుపోయి) ఉండటం వల్ల రక్తం సరిగా వెళ్లలేకపోయింది. అంతేకాకుండా, రక్తనాళం (ఆయార్టా) కొంచెం వంకరగా ఉండటం, లోపల కాల్షియం పేరుకుపోయింది. ఇటువంటి రోగులకు సాంప్రదాయ పద్ధతితో చికిత్స చేయడం చాలా కఠినమైనది. అంతేకాకుండా వయసు రీత్య కోలుకోవడం చాలా ఇబ్బంది అయ్యే పరిస్థితులు కనిపించాయి. దీంతో మేము ఈ శస్త్రచికిత్సలో ప్రత్యేకంగా మెరిల్ మైవాల్ సిస్టమ్‌ను ఉపయోగించి రోగికి ఎటువంటి కోత లేకుండా విజయవంతంగా చికిత్స అందించడం విశేషం. ఈ ఆధునిక వాల్వ్ ప్లాట్‌ఫామ్‌తో రాయలసీమలో ఇదే తొలి టీఏవీఆర్ ప్రక్రియగా గుర్తింపు పొందింది. టీఏవీఆర్ అనేది ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా చేసే మినిమల్లీ ఇన్వేసివ్ విధానం. సాధారణంగా కాలు వద్ద ఉన్న ఫెమోరల్ ఆర్టరీ ద్వారా కాథెటర్‌ను ప్రవేశపెట్టి, దెబ్బతిన్న ఆయార్టిక్ వాల్వ్ స్థానంలో కొత్త వాల్వ్‌ను అమర్చుతారు. ఈ విధానంతో నొప్పి తక్కువగా ఉండటం, రక్తస్రావం తగ్గడం, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం, త్వరగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వృద్ధులకు, అధిక రిస్క్ ఉన్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరం. ఈ చికిత్సలో కార్డియాక్ అనస్తీషియా నిపుణులు డా.అవనీష్, డా.రవిశంకర్, ఇమేజింగ్ నిపుణులు, క్యాథ్ ల్యాబ్ బృందం కీలక పాత్ర పోషించారు. శస్త్రచికిత్స అనంతరం అమర్చిన వాల్వ్ సరిగా పనిచేస్తోంది. రోగిని 48 నుంచి 72 గంటల్లోనే డిశ్చార్జ్ చేయడం జరిగింది. సాధారణంగా ఆయార్టిక్ వాల్వ్ మార్పిడి కోసం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి వస్తుంది. ఇది ఎక్కువ ప్రమాదంతో పాటు, ఒక రోజు పాటు ఐసి యు సహాయంతో పాటు పలు రోజుల ఆసుపత్రి చికిత్స అవసరం అవుతు ంది. కానీ టీఏవిఆర్/టీఏవీఐ విధానంలో కోత లేకుండా, కుట్టు లేకుండా శస్త్రచికిత్స చేసి, కేవలం 48-72 గంటల్లోనే రోగిని ఇంటికి పంపించవచ్చు. ఈ విజయంతో, కిమ్స్ సవీరా హాస్పిటల్ అత్యాధునిక హార్ట్ చికిత్సలను టైర్ 2 నగరాల్లో కూడా అంది స్తున్నట్లు మరోసారి నిరూపించిందని డాక్టర్ మూడే సందీప్ తెలిపారు.

శస్త్ర చికిత్సలో ఉపయోగించిన మెరిల్ మైవాల్ సిస్టమ్‌ను చూపుతున్న డాక్టర్లు, సిబ్బంది

ఆర్ఓ ప్లాంట్ కంపెనీ ప్రతినిధుల డెమో
- పలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన పాఠశాలల హెచ్ఎంలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రీజినల్ ట్రైనింగ్ సెంటర్ కొర్రపాడులో ఆర్ఓ ప్లాంట్స్ నిర్వాహణ మీద లైవ్ పూర్ కంపెనీ, ఇన్నోవేటివ్, ఆక్వా కంపెనీ ప్రతినిధులు పాఠశాలల హెచ్ఎంలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు, ఎల్లనూరు నార్పల, సింగనమల మండలాలలో మనబడి మన భవిష్యత్తు ఫేజ్-1, ఫేజ్-2 క్రింద మంజూరైన ఆర్ఓ ప్లాంట్‌పై స్కూల్ హెడ్మాస్టర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్ఓ ప్లాంట్స్ నిర్వాహణలో ప్రధానంగా ఫిల్టర్స్, మెంబ్రిన్, మోటార్ పంప్స్, క్యాండిల్స్‌లో ఎక్కువ సమస్యలు వస్తుంటాయి, వీటిలో మెంబ్రిన్, ఫిల్టర్స్ ఏడాదికి ఒకసారి, క్యాండిల్ మూడు నెలలకు ఒకసారి మార్చాలి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నార్పల ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడు తూ.. మన బడి మన భవిష్యత్తు ఫేస్-2 కింద చాలా పాఠశాలల్లో పనులు కంప్లీట్ కానందువలన అలాంటి పాఠశాలల్లో ఇచ్చినప్పటికీ నీటి కనెక్షన్ లేకపోవడం. ట్యాంక్ బిగించకపోవడం వంటి కారణాల వలన నిరుపయో గంగా ఉన్నాయని చెప్పారు. సింగనమల ఎంఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాలలకు కంపెనీ మెకానికులు వచ్చినప్పటికీ పూర్తిగా రిపేర్ చేయకుండా వదిలేసి పోవడం వల్ల సమస్య జఠిలంగా మారింది అని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ఆర్ఓ ప్లాంట్స్ రిపేరిపై అనేకసార్లు ఈ కంపెనీ ప్రతినిధులకు ఫోన్ చేసినప్పటికీ సరిగా స్పందించడం లేదన్నారు. వెంటనే వాటిని రిపేర్ చేయించడమే కాకుండా భవిష్య త్తులో కూడా వాటి నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం తగిన బడ్జెట్ కేటాయిం చాలని కోరారు. ఈ విషయంపై ఏపిఓ నారాయణ స్వామి మాట్లాడు తూ..మనబడి మన భవిష్యత్తు ఫేజ్-2 క్రింద అమోంట్ ఉన్న పాఠశాలల్లో మిగిలిన పెండింగ్ వర్క్ కంప్లీట్ చేసుకోవాలని అందులో భాగం గా ఆర్ఓ ప్లాంట్స్ సంబంధిం చిన పనులు కూడా కంప్లీట్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్ర మానికి నార్పల ఎంఈఓలు కృష్ణయ్య, నారపరెడ్డి, సింగనమల ఎంఈఓలు నరసింహా రాజు, శివప్రసాద్, ఎల్లనూరు ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, పుట్లూరు ఎంఈఓ ప్రేమ్ కుమార్, కోఆర్డినేట ర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆర్ఓ ప్లాంట్స్ ఉన్న ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

పలు సందేహాలను నివృత్తి చేస్తున్న ఆర్ఓ ప్లాంట్ కంపెనీ ప్రతినిధులు

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలి - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యురేకా సైన్స్ ఎక్స్పోలో రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ఎప్పుడు కూడా అన్వే షించబ డి, ప్రయోగాలకు తట్టుకొని నిజాలను మాత్రమే విశ్లేషించగలదని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురయ్య సమస్యలను తట్టు కొని నిలబడగలగాలంటే శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని అప్పుడే దేన్నైనా సాధించగలరని తెలియజేశారు. ఈ భూమి మీద జరిగే ప్రతి చర్యకు శాస్త్రీయపరమైన కారణం ఉంటుందనే అనే విషయాన్ని మనం తెలుసుకు న్నప్పుడే మూఢనమ్మకాల జోలికి వెళ్ళమని స్కూల్ కరస్పాండెంట్ కె.కృష్ణ సమీరా అన్నారు. కాబట్టి విద్యా ర్థులు ఇప్పటినుండి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవర్చుకో వాలని ఆమె విద్యార్థులకు తెలియ జేశారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలో చనను పెంపొందించాలనే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక గత 30 సంవత్సరాలుగా విద్యాసంస్థలలో సైన్స్ పరమైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్. భాస్కర్ తెలియజేశారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.ప్రతాపరెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, జిల్లా నాయకులు ఎస్.తిరుపాల్, ఎస్.లక్ష్మినారా యణ, ఎ.ప్రసాద్, వై.రామకృష్ణ, ఉపాధ్యాయులు బి.పక్కిరయ్య, గాయత్రి, బాలాజీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్

ఎస్.వి.డిగ్రీ, పీ.జీ కళాశాల విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థలో ఉద్యోగాలకు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ప్రముఖ ఫస్ట్ పాయింట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు సంస్థ వారు నిర్వహించిన క్యాంపస్ నియామక ప్రక్రియలో ఎస్.వీ డిగ్రీ, పీ.జీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులకు ఎగ్జిక్యూటివ్ హోదాలో రూ.1.2 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, శిక్షణ వల్ల విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని తెలిపారు.

కళాశాల విద్యార్థులు ప్రతి భను ప్రదర్శించేందుకు, ప్రఖ్యాత సంస్థల్లో అవకాశం పొందే ందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చే దిశగా కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసా ద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్. సాయిరాం, కంపెని ప్రతి నిధులు రాజ్ కుమార్, పవన్ కుమార్, భార్గవ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించటానికి కృషి
- ఐకేపి ఏపిఎం నల్లప్ప - వార్షిక రుణ ప్రణాళిక జీవనోపాధిపై శిక్షణ

పామిడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న నేపథ్యంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించటానికి కృషి చేస్తున్నామని ఐకేపి ఏపిఎం నల్లప్ప పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు శుక్రవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక జీవనోపాధిపై ఆనిమేటర్లు, గ్రామ సంఘాల లీడర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం చేయటంలో బాగంగా జీవనోపాధికి అవసరమైన రుణమెత్తాన్ని వారి సంఘం సమాశంలో చర్చించి తీర్మాణం చేసుకుని ప్రణాళికలు తయారు చేయిస్తామని తెలిపారు. ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పేదరిక నిర్మూలణలో బాగంగా డ్వాక్రా సంఘాల సభ్యుల జీవనోపాధికి అనుగుణంగా వార్షిక రుణ ప్రణాళికలను సమగ్రంగా తయారు చేయాలని సూచించారు. పశు వైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్ మాట్లాడుతూ లైవ్‌స్టాక్, పశువుల ఇన్సూరెన్స్ అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. అగ్రికల్చర్ అధికారి విజయ్‌కుమార్ మాట్లా డుతూ వ్యవసాయ రంగంలో సాగు పద్ధతులు, ఎరువులు, విత్తనాల వాడకం, పురుగు మందులు లేని ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ పరికరాల వినియోగంపై వివరించారు. యూబీఐ, ఎస్బీఐ అధికారులు మాట్లాడుతూ సభ్యులకు అవసరమయ్యే ఆధాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణ ప్రణాళికలు తయారు చేయాలని వెల్లడించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ కార్యాలయ ప్రత్యేక అధికారి మధులత, సిసిలు ఓబులేసు, సుబ్బరాయుడు, రంగనాయకులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత, అకౌంటెంట్ నాగమణి, ఎస్బీఓ అధ్యక్షురాలు లక్ష్మిదేవి, ఆనిమేటర్లు, గ్రామసం ఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ తేజోష్ణ.

ఎంఎ ఇంగ్లీష్, పిజి ఎంట్రెన్స్‌కు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఎంఎ ఇంగ్లీష్, పీజీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహించా బోతున్నట్లు ఆంగ్ల శాఖ అధిపతి డాక్టర్ తాళంకి జీవన్ కుమార్, ఆంగ్ల అధ్యాపకులు తెలియజేసారు. ఈ శిబిరంలో పాఠ్యాంశాలపై సమగ్ర బోధనతోపాటు నమూనా ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టులు, సమాధాన రచన పద్ధతులు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించబడునన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు శిక్షణను అందిస్తారు. ఈ శిక్షణా శిబిరంలో చేరదలచిన ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ కళాశాల, అనంతపురము ఆంగ్ల విభాగాన్ని సంప్రది ంచాలని సూచించారు. అదనంగా మరిన్ని వివరాలు, అప్‌డేట్స్ కోసం ఇవ్వబడిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ గ్రూప్‌లో చేరవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు తమ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆంగ్ల విభాగం కోరుకుంటోంది.

జనగణన కార్యక్రమంలో తమ కుటుంబ వివరాలు ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు చేసి దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలి ఆర్డిఓ కేశవనాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కేశవ నాయుడు

జనగణన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సచివాలయ ఉద్యోగులు

శింగనమల ఏప్రిల్ 17 ప్రభాతవార్త జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు స్వీయగణన ప్రక్రియ కొనసాగుతోందని, జనగణన కార్యక్రమంలో తమ వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, ఇందులో ఎలాంటి అపోహలు లేకుండా జనగణనలో నమోదుకు సహకరించాలని ఆర్డిఓ కేశవ నాయుడువిజ్ఞప్తిచేశారు.శుక్రవారం మండల కేంద్రంలో గత మూడురోజులుగా జరుగుతున్న జనగణన శిక్షణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ కేశవనాయుడు మాట్లాడుతూ జనగణనలో స్వీయ నమోదుచేసుకునే వారు మొబైల్‌లో ఐతే వారు హెచ్.ఎల్.ఓ (హౌస్ లిస్టింగ్ యాప్) యాప్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇది సులువైన ప్రక్రియ అని తెలిపారు. ఇలా ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం వల్ల సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సమయంలో మీ సమయం ఆదా అవుతుందనీ, మరియు సిబ్బంది త్వరగా గణనను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్వీయ నమోదు చేయాలన్నారు.మీరు ఇచ్చే ప్రాథమిక వివరాలు అత్యంత గోప్యంగా సురక్షితంగా ఉంటాయనీ, ఈ డేటాను ఇతరులకు షేర్ చేయడం జరగదనీ, ఇది కేవలం సెన్సస్ డిపార్ట్‌మెంట్ వద్ద మాత్రమే ఉంటుందనీ, సదరు సమాచారం భవిష్యత్తులో మనకు అవసరమయ్యే వసతులు, అవసరాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు.ప్రజలు నమోదు చేసే వారి సమాచారానికి, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలకు లేదా బెనిఫిట్స్‌కు ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి భయం లేదా అపోహలు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో సుమారు 10 లక్షల గృహాలు ఉన్నట్లు అంచనా. ఈ 15 రోజుల వ్యవధిలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి సంబంధిత వివరాలను స్వీయ నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం మన భవిష్యత్తు ప్రణాళికల కోసం ఈ గణన ఎంతో కీలకం, జన గణనలో పాల్గొందాం సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులైదామని, ఆయన పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శింగనమలతహసిల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో పొరుగు సేవల ఉద్యోగి మృతి

గార్లదిన్నె, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా గార్లదిన్నె పంచాయతీ కార్యాలయంలో పొరుగు సేవల కింద విధులు నిర్వహిస్తున్న వేణు యాదవ్ గుండెపోటుతో గురువారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. వేణు మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, వారి విలపన అక్కడున్న వారిని కలచివేసింది. సహచరులు, గ్రామ పెద్దలు వేణు యాదవ్ సేవలను స్మరించుకు న్నారు.మండలంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కూడా అక్కడికి చేరుకుని వేణు యాదవ్ మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.మట్టి ఖర్చుల నిమిత్తం గ్రామ పంచాయతీ తరఫున రూ.20, 000లను ఎంపిడిఓ ఎం. గోపాల్ మృతుని భార్యకు అందజేశారు. కుటుంబానికి అండగా నిలుస్తామని అధికారులు హామీ ఇచ్చారు..

వేణు యాదవ్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం..

ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, స్టార్టప్ కల్చర్ అంశాలపై మెంటర్ టాక్

రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, స్టార్టప్ కల్చర్ అంశాలపై మెంటర్ టాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ సీఈఓ డాక్టర్ హాఫీజ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరణల ప్రాముఖ్యత, స్టార్టప్‌లలో ఉన్న అవకాశాలు, యువతలో సృజనాత్మక ఆలోచనలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. స్టార్టప్ ప్రారం భానికి అవసరమైన ప్రణాళిక, మార్కెట్ పరిశోధన, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, బృందపని, పట్టుదల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి.బి. ఆర్.శర్మ, చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ భాస్కర్, హెచ్ఎస్ విభాగాధిపతి, అభివృద్ధి సమన్వయకర్త డాక్టర్ ఏ.చంద్రబాబు, పి.పరమేష్ నాయక్, ఎం.సమీరా భాను, డి.చంద్రిక, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో స్టార్టప్ వ్యవస్థాపన, నూతన ఆవిష్కరణలు, పరిశోధన అవకాశాలు, వ్యాపార అభివృద్ధి వంటి అంశాలను వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

రేపు ఎంజెపి ఇంటర్ మొదటి సంవత్సరంకు ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని రెండు మహాత్మాజ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు కొనకొండ్ల, నార్పలకు 2026-27 విద్యా సంవతసమ్రునకుగాను ఎంజెపి, ఆర్‌జెసి సెట్-2026 ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంకు ప్రవేశ పరీక్షలు ఈ నెల 19వ తేది ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు జరుగుతాయని అనంతపురం జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల కన్వీనర్ ప్రిన్సిపాల్ జి.అస్రత్‌వలి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా రెండు గురుకుల పాఠశాలల్లో మొత్తం 776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలియజేశారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, హాల్‌టికెట్, అవసరమైన గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం హాల్ టికెట్‌లో ప్రిన్సిపాల్ నెంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

ఉపాధి హామీపనులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ మోని

సింగనమల ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఎంపీడీఓ మోనిక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం ఉపాధి హామీ పనికి తొందరగావెళ్ళి 10గంటలుకు పని పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లాలన్నారు. అనంతరం కూలీల హాజరు మస్టర్. గ్రౌండ్ లెవెల్ లో ఉన్న కూలీలను పరిశీలించారు.ఆయన వెంటఏపీఓ భాగ్యలక్ష్మి. టెక్నికల్ అసిస్టెంట్ బండారు అనిల్ కుమార్. తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ మోని

అనంతపురంలో గ్లోబల్ క్యాంపస్‌లో ఫిజిక్స్ ఆఫ్‌లైన్ క్లాసులు ప్రారంభం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్, ఫిజిక్స్ వాళ్ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్‌లో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ..టీమ్ ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ క్లాసులు ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అనుభవం కలిగిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులకు అత్యున్నత స్థాయి బోధన అందించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు సిబిఎస్ఈ సిలబస్‌తో పాటు ఫౌండేషన్ కోర్సులు అందించబడతాయన్నారు.

అంతేకాకుండా ఇంటర్మీ డియ ట్, జెఈ ఈ, ఐఐటి, ఎన్ఈఈటి వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, లాంగ్ టర్మ్ బ్యాచులు కూడా నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనంతపురం విద్యార్థులకు కోటా స్థాయి కోచింగ్ ఇప్పుడు తమ నగరంలోనే అందుబాటులోకి రావడం ఒక గొప్ప అవకాశం అని నిర్వాహకులు తెలిపారు.

ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్న ప్రతినిధులు

17 నుంచి టిసిసి ఫలితాలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఈ నెల 17 నుంచి టిసిసి ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో రాసిన అభ్యర్థులు పరీక్షల ఫలితాలను పై చూపబడిన వెబ్‌సైట్ ద్వారా మార్కుల మెమోరాండంను డౌన్లోడ్ చేసుకోవచ్చని అందులో పేర్కొన్నారు.

సిండికేట్ నగర్ లో మహిళ హత్య

అనంతపురం రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచానపల్లి పంచాయతీ, సిండికేట్ నగర్‌లోని రామకృష్ణపురం కాలనీలో నివాసం ఉంటున్న కుచి రాధమ్మ వయస్సు 53 సంవత్సరాలు భర్త లేట్ రవీంద్ర నాయుడు అనే మహిళ ఆమె నివాసం ఉంటున్న ఇంటిలో హత్యకు గురైంది. రాధమ్మ హత్యకు గురైన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు రూరల్ డిఎస్పి శ్రీనివా సులు, సీఐ శేఖర్, ఎస్సై రాంబాబు తన సిబ్బందితో వచ్చి హత్య జరిగిన ప్రాం తాన్ని పరిశీలించి డాగ్స్‌స్క్వాడ్తో పక్కన పరిసరాలని పరిశీలించారు. పోలీ సులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రాధమ్మ కు ఒక కూతురు లక్ష్మి హైదరాబాద్‌లో నివాసం మరియు ఒక కుమారుడు సందీప్ బెంగళూరులో నివాసం ఉంటున్నారు.ఈమె భర్త సుమారు ఒక సంవత్సరం క్రితం మరణిం చారు. ఈమెకు చెరుకూరి ఆదినారాయణ అనే వ్యక్తితో పరిచయం ఉండేది. అతను తరచుగా ఇంటికి వచ్చి పోతుండేవాడు. ఈ క్రమంలో, ఆదినారాయణ రాత్రి సమయంలో టవల్‌తో గొంతు బిగించి రాధమ్మ ను హత్య చేసి శవాన్ని ఇంటి లో పెట్టి బీగం వేసుకొని పోయినట్లు తెలిసింది, కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా మని, దీనికోసం గాలింపు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మృతి చెందిన రాధమ్మ ఫైల్ ఫోటో.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ సెకండ్ రోడ్డు అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో మూడవ, నాలుగవ రోడ్డు నందు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. నీటి నిలువలలో లార్వా కొరకు వెతికారు లార్వా కనిపించిన ఇంటి పరిసరాలలో ఇంటి యజమానులతో మాట్లాడి వారికి దోమల లార్వాల గురించి వివరించి వారానికి ఒక సారి డ్రమ్ములు, నీటి తొట్టెలు, పూల కుండీలు మొదలగు వాటిని శుభ్రప రచుకొని నీటి నిలువలపై మూతలు లేదా వస్త్రంతో కప్పి ఉంచుకొని లార్వాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకొని తద్వారా దోమ కాటుకు గురికాకుండా, జ్వరాలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవా లని సూచించారు. లార్వా కనిపించిన చోట ఆ నీటిని ఆరబోయించి శుభ్రప రచుకునేటట్లు చేశారు. నిలిచి ఉన్న నీరు దోమలకు ఆవాసాలని ఇంటి పరిసరాలలో నీరు ఇవ్వకుండా నిలువకుండా చూసుకోవాలని ఇంటి పరిసరా లలో పాత డబ్బాలు,ఖాళీ కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసులు పాత కుండలు మొదలగునవి లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిఎంఓతో అనంతపురం వైద్య కళాశాల పి. జి.డాక్టర్లు రవీంద్ర, జయ గౌరీ, కస్తూరి క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. అంతకు ముందు మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి,నూరు భాష, రాఘవేంద్ర రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మోతిలాల్ నాయక్, హెల్త్ సెక్రటరీ మంజుల ఇంటింటికి వెళ్లి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని పరిసరాలలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు.

ఇంటింటికి వెళ్లి తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు దృశ్యాలు

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి ఆర్డిఓ కేశవనాయుడు

శింగనమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆర్డీఓ కేశవ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భ ంగా ఆయన ఇటీవల శింగనమలఎంపీడీఓ నూతనంగా బాధ్యతలు స్వీకరిం చిన మోనికకు శుభాకాంక్షలు తెలిపారు. ఎండలు తీవ్రమైనందున మండల వ్యాప్తంగా ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ వేగంగా అమలు చేయాలని. అభివృద్ధి పనులు ఎక్కడ కుంటుపడకుండా పూర్తి అయ్యేలా చూడాలి అన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ అక్బర్. పరిపాలన అధికారి నాగభూషణ్ రెడ్డి. ఏపీఓ భాగ్యలక్ష్మి. జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ కేశవ నాయుడు

జంక్ ఫుడ్ పై అంగన్వాడీలో అవగాహన

నార్పల ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నాయనపల్లి, కూరగానిపల్లి గ్రామం లోని అంగన్వాడి సెంటర్లలో సీడీపీఓ భారతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ సునాలిని ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. జంక్ ఫుడ్ పై అంగన్వాడీలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ జంక్ ఫుడ్ లేదా ప్యాకేజ్డ్ ఫుడ్ మరియు ఇంటిలో చేసుకునే వంటల మధ్య వ్యత్యాసాలు వివరించారు. జంక్ ఫుడ్‌లో ఉన్న అధిక సోడియం మరియు ఉప్పు వలన ఆరోగ్యం బాగుండదన్నారు.పెద్ద వాళ్ళ నుండి పిల్లల వరకు మైబైల్ ఫోన్స్ స్క్రీన్ టైమింగ్ వలన పిల్లల మానసిక పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నాగేశ్వరమ్మ, రాధమ్మ,నాగలక్ష్మి, హెల్పర్ ఈశ్వరమ్మ పిల్లల తల్లులు, గర్భిణులు,తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని

ప్రభుత్వ పథకాల రూపకల్పనలో జనగణన కీలక పాత్ర
- తహసిల్దార్ శేషారెడ్డి

శింగనమల ఏప్రిల్ 17 ప్రభాతవార్త గత రెండు రోజులుగా మండల కేంద్రంలో జరుగుతున్న ఎన్యుమారైటర్లు. సూపర్వైజర్లుకు. శిక్షణ తరగతులు మూడవరోజు శుక్రవారం ప్రాక్టికల్ శిక్షణ కొరకు తహసిల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి జనగణన పోర్టల్ ద్వారా ఆన్లైన్ స్వీయగణనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శేషారెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో. ప్రభుత్వ పథకాల రూపకల్పనలో జనగణన కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.

CHANGE OF NAME
I, P. ALUR KHURSHEED BANU (Old Name) W/0 PATLUR KHALEEL AHAMAD Passport No F 7738468 Aadhaar No 974825329658 Residing at Door No 6-477, Azad Nagar, Ananthapuramu Town & District -515001 A.P. Changing My Name From P. ALUR KHURSHEED BANU (Old Name) to PATLUR KHURSHEED (New Name) Hence forth I am being Called as PATLUR KHURSHEED for all transactions

04ATP17_04ATP17.qxd 17-04-2026 PM 11:21 Page 1

ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు అనుక్షణం కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్య లను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆయా కాలనీల్లో మౌలిక వసతుల మెరుగు కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను సాధ్యమైనంతవరకు తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. మరి కొన్ని సమస్యలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు తమ సమస్యల పట్ల ఎమ్మెల్యేకి వినతిపత్రాలు అందచేశారు. అనంతరం బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

. ప్రజల నుండి ఎమ్మెల్యే దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఆయన మాట్లాడుతూ క్రాప్‌లోన్ల రెన్యువల్, రుణాల వ్యవహారంలో రైతులకు సహకరించాలని బ్యాంకర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, తహశీల్దార్ పుణ్య వతి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, గుత్తి, పామిడి, బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

2027 మార్చి నాటికి పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్

పుట్టపర్తి (కలెక్టరేట్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2027 మార్చి నాటికి రీసర్వే పూర్తి చేసి పాసుపుస్తకాలు పంపిణీ చేయాలనీ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జెసి రెవెన్యూ అధికారులు, సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియ, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రెవెన్యూ సర్వేసుల పురోగతిపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే నెలలో 17 గ్రామాలు, జూన్ నెలలో 12 గ్రామాల్లో పంపి ణీకి షెడ్యూల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పాసుపుస్తకాల ముద్రణలో ఎటు వంటి తప్పులు ఉండకూడదని, తప్పులు దొర్లితే కఠిన చర్యలు ఉంటా యని హెచ్చరించారు.ఫేజ్2, ఫేజ్4, ఫేజ్5 రీసర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు మరియు సబ్‌డివిజన్లను 2026 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. సెక్షన్ 22ఎ కింద ఉన్న దరఖాస్తులను ఎస్ ఎల్ఎ గడు వులోపు పరిష్కరించాలనీ, తిరస్కరించిన కేసుల్లో స్పష్ట మైన కారణాలను తెలియ జేస్తూ నోటీసులు జా రీ చేయాలని తహశీల్దా ర్లకు సూచించారు. 32 పైలట్ గ్రామాలకు సంబంధించి వెబ్‌ల్యాండ్ 2.0 పోర్టింగ్ ప్రక్రి యను త్వరి తగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సమా వేశంలో డిఆర్‌వో విజయసారథి, సర్వే ఏడి విజయ శాంతి,వివిధ డివిజన్ల ఆర్డీవోలు, తహశీల్దార్లు మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి భరద్వాజ్, డిఆర్వో దృశ్యం

జర్నలిస్టులూ...ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచండి - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జర్నలిస్టులు పని ఒత్తిడితో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని, వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. ఏపీ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్‌లో జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డా.మదన్ మోహన్ రెడ్డి సమాచార శాఖ ఏడి బాలకొండయ్య, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్ మారుతి, షేక్ బికారి, కుళాయి స్వామి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు లకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నామన్నారు. అందుకే, ఐ క్లినిక్ కంటి పరీక్షలు నిర్వహించామన్నారు.ఇటీవల మరణించిన జర్నలిస్టులు, రవికుమార్ కాలువ రమణ కుటుంబాలను ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఉద్యోగము, ఇంటి పట్టా, ఇల్లు, ఆర్థిక సహకారం అందించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ జిల్లా యంత్రాంగం తరఫున కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కలెక్టర్ అన్నారు. రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వచ్చే వారం పరీక్షలు, ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తామ న్నారు. కలెక్టర్ ఓ ఆనంద్ ను రవికాంత్ రమణాను జర్నలిస్ట్ యూనియన్ ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. కలెక్టర్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసారు.

జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఈ దారుంది..! ఆ బస్సే రానంటోంది..!

ఃమండల కేంద్రమైనా ఆర్టీసీ తీరు అధ్వాన్నం - కర్నూలు బస్సులన్నీ రాయలచెరువు మీదుగానే.
ఃపైసలొస్తున్నా పట్టించుకోని పట్టణ ప్రగతి చక్రం

యాడికి(తాడిపత్రి), ఏప్రిల్ 17, ప్రభాతవార్తఃవేగం కన్నా ప్రాణం మిన్న. .ప్రయివేటు వద్దు.. ఆర్టీసీ ముద్దు..ఆర్టీసీలో ప్ర యాణం ఎంతో సురక్షితం అనే నినాదాలు రాతలకే పరిమిత మవుతున్నాయి. ర వాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఖర్చు చేస్తున్నా మండల కేంద్రాల ప్రజలు ఎక్స్‌ప్రెస్ ఆపై స్థాయి బస్సుల వినియోగానికి దూరంగా ఉండాల్సి వస్తోంది. ప్రధానంగా యాడికి మండల కేంద్రానికి మెరుగైన ఆర్టీసీ సేవలు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ప్రయాణికుల ఆదరణ, దారులు లేని గ్రామాల విషయం పక్కన పెడితే నిత్యం 12 వేల మంది ప్రయాణించే మండల కేంద్రమైన యాడికిలో సరైన బస్టాండు గాని, వేగవంతమైన బస్సులు గాని లేకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాడికి పర్యటనకు వచ్చినప్పుడు ఆర్టీసీ సేవలు చాలా మెరుగవ్వాలని ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మికి సూచించారు.

దీంతో యాడికి పట్టణ, పరిసరాల ప్రజలు తమ పరిధిలో కూడా ఆర్టీసీ సేవలు మెరుగవుతాయేమో అనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఃఆదాయం, ఆదరణ ఉన్నా వీడని అలసత్వం..!

ప్రతి రోజూ గుత్తి-తాడిపత్రి వయా యాడికి 16 అద్దె బస్సులు, 6 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. సగటున ప్రతి బస్సుకు యాడికిలోని కోనరోడ్డు, బస్టాండు, పాత పోలీసు స్టేషన్, వినాయకుని గుడి, ఓంశాంతి ప్రాంతాల్లో కలిపి 50 మంది ప్రయాణికులు

బస్సు ఎక్కుతుంటారు. యాడికి మీదుగా వెళ్లే 22 బస్సులు 6 సింగిల్స్ తిరిగితే 132 సింగిల్స్‌కు 50 మంది చొప్పున 6,600 మంది ప్రయాణికులు బస్సు ప్రయాణం చేస్తుంటారు. 3.3 వేల మంది గుత్తి వైపు, 3.3 వేల మంది తాడిపత్రి వైపు ప్రయాణిస్తుంటారనుకుంటే గుత్తి వైపు నుంచి రూ. 30 ల చొప్పున రూ. 99 వేలు, తాడిపత్రి వైపు నుంచి రూ.60 లు చొప్పున

1.88 లక్షల ఆదాయం ఆర్టీసీకి సమకూరుతోంది. ఆ లెక్కన నెలకు దాదాపు రూ. 90 లక్షల ఆదాయం యాడికి మండల కేంద్రం నుంచి ఉన్నప్పటికీ సరైన బస్సు ప్రాంగణం లేకపోవడంతో ప్రయాణికులు ఆర్టీసీ సేవల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విశాలమైన ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో అది సేవలందించకనే శిథిలావస్థకు చేరుకోవడం,

కొందరు దాన్ని ధ్వంసం చేసినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం వంటి చర్యలతో వేలాది మంది ప్రయాణికులు ఓ దాత నిర్మించిన చిన్న రేకుల షెడ్డులాంటి బస్సు షెల్టర్‌లోనే తలదాచుకోవాల్సి వస్తోంది. తాడిపత్రి నుంచి కర్నూలు వైపు 7 వేగవంతమైన బస్సులు నడుస్తున్నా ఒక్క బస్సు మాత్రమే యాడికి మీదుగా నడుస్తోంది. తాడిపత్రి-కర్నూలు మీదుగా నడిచే 4 సర్వీసులు ఇటువైపు రావడమే లేదు. తాడిపత్రి-హైదరాబాద్ మీదుగా తాడిపత్రి, పులివెందుల, వెన్నెల(తాడిపత్రి) బస్సులు నడుస్తున్నా కేవలం తాడిపత్రి బస్సు మాత్రమే యాడికికి వస్తోంది. విద్య, వైద్యం కోసం కర్నూలుకు వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇటువైపు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడపకపోవడం పట్ల స్థానికులు ఆర్టీసీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు కర్నూలు వైపు వెళ్లే బస్సులను యాడికి వైపు మళ్లించాలని, బస్సు ప్రయాణ ప్రయాణ ప్రాంగణాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

మండల కేంద్రమైనా దాత నిర్మించిన బస్‌షెల్టరే గతి..!

విశాలమైన బస్టాండు ఉన్నా నిరుపయోగమే..!

ఇక్కడి ప్రయాణికులకు ఆర్డినరి బస్సులే దిక్కు

శాప్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిఎస్‌డిఓ మంజుల

అనంతపురం సిటీ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవినాయుడును జిల్లా డిఎస్‌డిఓ మంజుల మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర శ్యాప్ చైర్మన్ రవినాయుడును డిఎస్‌డిఓ మంజుల కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్రీడాభివృ ద్ధికి సంబంధించి చేపట్టాల్సిన అభివృ ద్ధిపై ఆమె రాష్ట్ర శ్యాప్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమెతోపాటు డిఎస్‌డిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాప్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిఎస్‌డిఓ మంజుల

బాలుడికి బాలయ్య ఆసరా..

రూ.50 వేల వినికిడి పరికరం అందజేత

హిందూపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పుట్టు చెవుడు లోపంతో బాధపడుతున్న బాలుడికి బాలయ్య ఆదేశాలతో ఎమ్మెల్యే కార్యాలయం ఆసరాగా నిలిచింది.

హిందూపురం మండలం కిరికెర వీవర్స్ కాలనీలో బాల్యం నుంచే రెండు చెవులు వినికిడి నోచుకోక బాధపడుతున్న 3 వ తరగతి విద్యార్థి చిద్విలాస్ కు ఎమ్మెల్యే బాలకృష్ణ సౌజన్యంతో 50 వేల రూపాయలు విలువైన వినికిడి పరికరాలను శుక్రవారం బాలయ్య క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ పాల్గొన్నారు.

పాలిసెట్ 2026 పరీక్షకు పక్కా ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న పాలిసెట్2026 ఎంట్రెన్స్ పరీక్షల నిర్వహణకు పక్క ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్‌గా ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొత్తం 3 కోఆర్డినేటింగ్ సెంటర్ల పరిధిలో పరీక్షలు జరుగుతాయి. ధర్మవరం 6 కేంద్రాలు (2,086 మంది విద్యార్థులు), హిందూపురం 6 కేంద్రాలు (1,885 మంది విద్యార్థులు), కదిరి 5 కేంద్రాలు (1,623 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్ అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందిస్తారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి కల్పించాలని విద్యుత్, మున్సిపల్ శాఖల నుఆదేశించడం జరిగిందన్నారు. పోలీసు బందోబస్తుతో పాటు రెవెన్యూ, విద్యా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్లు తనిఖీలు చేపడతా యన్నారు. పరీక్షా సమయం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందనీ, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం 9:30 గంటలకే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ వో విజయ సారథి,డిఇఒ కృష్ణప్ప , ఏపో సక్సేనా , ఆర్డీఓలూ,తహసీల్దారు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పెనుకొండలో అభివృద్ధిపై వార్డువారి మంత్రి సవిత సమీక్ష

పెనుకొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పెనుకొండలో మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖల మంత్రి సవిత మున్సిపాలిటీ పరిధిలోని కూటమి నాయకులు,వార్డు ఇంచార్జిలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెనుకొండ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను వార్డు వారీగా సమగ్రంగా చర్చించారు.ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నాయకులు తమ తమ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి తెలిపారు. వార్డు పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలు వెల్లడిస్తూ, పట్టణంలో ఏప్రిల్ 20వ తేదీన అన్న క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్లు గీత హనుమంతు, ఎస్ ఎస్ గిరి, టిడిపి నాయకులు త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, కృష్ణమూర్తి యాదవ్, చంద్రకా ంతమ్మ, రామలింగ, రఘువీర, కురుబ నంజుండ, బండ లనూర్ , సోము, మల్లికార్జున, శాపురం రాము, రాము, సుబ్రహ్మణ్యం, బోయ నంజుండ, సౌకత్ ,చంద్రయుడు, నరేంద్ర, మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ఇంచార్జిలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ అభివృద్ధిపై వార్డువారి సమీక్షిస్తున్న మంత్రి సవిత

మిత్రుడు ఎఎం రత్నంను కలిసిన జెసి ప్రభాకర్‌రెడ్డి

ఎఎం రత్నంతో ఆలింగనం చేసుకుంటున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ఎంఎం రత్నంతో కలిసి బహిరంగ సభ జరిగే స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో సమావేశమైన జెసి ప్రభాకర్‌రెడ్డి, ఎఎం రత్నం

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

తమిళనాడు ఎన్నికల్లో భాగంగా శోలింగర్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న తన చిరకాల మిత్రుడు ప్రైవేట్ ట్రావెల్స్ యజమాని ఎఎం మునిరత్నంని శుక్రవారం జెసి ప్రభాకర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ వేదికను ఆయనతో కలిసి పరిశీలించారు. అనంతరం పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు జెసి ప్రభాకర్ రెడ్డిని కలిసి ప్రస్తుత ట్రావెల్స్ పరిస్థితుల గురించి చర్చించారు.

బ్యూటీషియన్ థెరపీ కోర్సు మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పట్టణంలోనీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో మూడు నెలల బ్యూటీషియన్ థెరపీ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన 50 మంది మహిళలకు సర్టిఫికెట్లు మంత్రి సవిత శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సవిత పాల్గొని మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కోర్సు పూర్తి చేసిన మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ప్రతి ఒక్కరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలం బన సాధించగలరని ఆమె పేర్కొన్నారు.కోర్సు పూర్తి చేసిన మహిళలు తమ అభి ప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఈ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందగలుగుతున్నామని, ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి స్థానిక ప్రజాప్రతి నిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప, స్కిల్ హబ్ ఇన్‌చార్జ్ డాక్టర్ హరీ ష్ బాబు, కోఆర్డినేటర్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ థెరపీ కోర్సు మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన మంత్రి సవిత

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిపై కట్టుబడి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. కోట ప్రాంతంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు విద్యా కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికై రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ప్రత్యేకించి పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యావంతులై తమ భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలని హితవు పలికారు. అనంతరం స్కూల్లో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథ కాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన శాస్త్ర సాంకేతిక నమూనాలను ఆసక్తిగా తిలకించి వారి నైపుణ్యతను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుభహాన్, మున్సిపల్ కమిష నర్ జబ్బార్‌మియా, ఉపాధ్యా యులు, కూటమి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

- వెల్లువెత్తిన వినతులు

వినతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

వినతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి కొనసాగించారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి మున్సిపల్ పరిధిలో వున్న అధికారులు, సచివాలయం సిబ్బంది హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి 38 వినతులు, మున్సిపాలిటీకి సంబంధించి 22, పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించి 12, తాగునీటి సమస్యపై 8, గృహ నిర్మాణానికి సంబంధించి 5, విద్యుత్‌శాఖకు సంబంధించి 3 దరఖాస్తులు వచ్చాయి, వినతులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు అసౌకర్యం కలగకుండా టిడిపి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సేమియానాలు ఏర్పాటు చేయించి మౌళిక సదుపాయాలు కల్పించారు. ప్రజాదర్బార్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు అవకాశం వుంటుందని పరిష్కరించతగ్గ వినతులను ఆయా శాఖాధికారులకు పంపి వెంటనే పరిష్కరించేలా చూడాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడానికి మంచి అవకాశమని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనగణనపై శిక్షణ పూర్తి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం నిర్వహించనున్న సెన్సస్-2027 కార్యక్రమానికి సంబంధించి తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో ఎన్యూమిరేటర్లు, సూపర్వైజర్లకు ఫీల్డ్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. 15 నుంచి 17 ఏప్రిల్ వరకు శిక్షణ ఇచ్చారు. సెన్సస్ నిర్వహణ, గణాంక సేకరణ విధానం, డేటా నమోదు, సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలపై కూడా వివరంగా శిక్షణ ఇచ్చారు. మునిసిపల్ కమిషనర్ శివరామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమిరేటర్లతో పాటు సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని, తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో 16 నుంచి 30 ఏప్రిల్ వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే వారిని గుర్తించి సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్, సచివాలయం సిబ్బంది